1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 331 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 29 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 331 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 29 November 2025 PAGES : 8 PRICE : 3/-

## మన సుదర్శన చక్రం.. శత్రువులను నాశనం చేస్తుంది ఉడుపిలో ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 28)

నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శుక్రవారం ఉడుపిలోని ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష కంఠ భగవద్గీత పఠనంలో పాల్గొని గీతా పారాయణం చేశారు. అనంతరం భక్తులు, గాయకులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు."గీతలో శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి యుగానికి సంబంధించినవి. మన జాతీయ విధానాన్ని అవి నిర్దేశిస్తాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కృష్ణుడు బోధించాడు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్', 'సర్వజన్ హితయ' అనే నినాదాలు గీత నుంచి స్ఫూర్తి పొందినవే. మహిళల రక్షణపై శ్రీ కృష్ణుడి సందేశమే.. రిజర్వేషన్ల చట్టానికి మార్గనిర్దేశనం. శాంతి, సత్యాన్ని సాధించడం కోసం అవసరమైతే దురాగతాలకు పాల్పడే వారిని అణచివేయాలని గీత మనకు బోధిస్తుంది" అని మోదీ తెలిపారు."గతంలో ఉగ్రదాడులు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వాలు ఏమీ చేయకుండా చూస్తుండిపోయాయి. కానీ, నయా భారత్ అలా కాదు. ఎవరి ముందు తలవంచదు. దేశ రక్షణ విషయంలో ఎన్నటికీ వెనుకడుగు వేయదు. ఆపరేషన్ సిందూర్‌లో మన సంకల్పాన్ని ప్రపంచం చూసింది. మన మిషన్ సుదర్శన చక్ర.. శత్రువులను నాశనం చేస్తుంది" అని మోదీ వెల్లడించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సుదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రధాని తెలిపిన సంగతి తెలిసిందే. రాబోయే పదేళ్లలో దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో సాంకేతిక ఆధారిత వ్యవస్థల ద్వారా పూర్తిస్థాయి సురక్షా కవచం ఏర్పాటు చేయడమే ఈ మిషన్ ఉద్దేశం. -మిగతా 2లో

## ఆ దేశాల నుంచి శాశ్వతంగా వలసల నిలిపివేత.. బాంబు పేల్చిన ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 28)

అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, -మిగతా 2లో

## డిప్యూటీ సీఎం పవన్ రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి కదలికలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 28)

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ పర్యటన సందర్భంలో ఒక అపరిచిత వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్‌కు చేరువలో సంచరించినట్లు తెలుస్తోంది. ఆ రోజు శంకరగుప్తం డ్రయిన్ మూలంగా దెబ్బతిన్న కొబ్బరి తోటలు పరిశీలిస్తున్న -మిగతా 2లో

# దేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 28)

రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులకు, ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రపంచంలోనే స్ఫూర్తిదాయక ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అని అన్నారు.

" ప్రధాని మోదీ రాజధాని పనులను పునఃప్రారంభం చేశారు. 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. అందుకు ముఖ్య కారణం నిర్మలా సీతారామన్. రాజధాని నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15వేల కోట్ల నిధులిచ్చారు. రూ.1,334 కోట్లతో వివిధ బ్యాంకులు, బీమా సంస్థల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. ఒకేచోట అన్ని కార్యాలయాలు ఏర్పాటుచేయడం ముఖ్యమైన అంశం. దీనివల్ల 6,576 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. నిర్మలాసీతారామన్ చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారు. జీఎస్టీ సంస్కరణలు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వృద్ధి జరిగేందుకు సీతారామన్ ఎంతో కృషి చేశారు.అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో ప్రభుత్వం పడిపోయింది. వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బయటకు తీసుకొచ్చిన ఘనత కేంద్రానిదే. రాష్ట్ర ఆర్థికస్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అందుకు అనుగుణంగా వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. అమరావతిని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. భారతదేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయం. సాంకేతికతను -మిగతా 2లో

## గోదావరి పుష్కరాలు.. ఏర్పాట్లపై మంత్రి ఆనం సమీక్ష



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 28)

రానున్న గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 2017లో జరిగే గోదావరి పుష్కరాలకు సంబంధించి -మిగతా 2లో

## కర్ణాటక వ్యవహారం.. సిద్ధు, డీకే దిల్లీ బాట?



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 28)

కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పంపిణీ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రుల సమక్షంలోనే పరిష్కరిస్తామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. గురువారం ఆయన బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ తనతోపాటు రాహుల్ గాంధీ, ఇతర సీనియర్ సభ్యులతో జరిగే సమావేశానికి ముఖ్యమంత్రిని, ఉపముఖ్యమంత్రిని ఆహ్వానిస్తామని చెప్పారు. అదే వేదికపై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. శనివారం జరగనున్న ఏఐసీసీ సమావేశంలో కర్ణాటక వ్యవహారంపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితో పాటు పలువురు సీనియర్ -మిగతా 2లో

## అమరావతి నిర్మాణం.. రైతులది పెద్ద త్యాగం నిర్మలా సీతారామన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 28)

రాజధాని నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించడం ఒక యజ్ఞం లాంటిదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ అన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం నూతన రాజధాని నిర్మాణం అంటే సామాన్యం కాదని తెలిపారు. అమరావతిలో 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఒకే చోట ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా కంపెనీలు ఉండటం చాలా అరుదు అని చెప్పారు. భవిష్యత్‌లో రాజధాని నిర్మాణమంటే అమరావతిని స్ఫూర్తిగా తీసుకుంటారని అన్నారు.

" అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగం అందుకున్నాయి. రాజధాని నిర్మాణానికి భూములిచ్చి రైతులు పెద్ద త్యాగం చేశారు. అలాంటి వారికి సమస్యలు రాకుండా సేవలందించడం బ్యాంకుల ప్రథమ బాధ్యత. రైతుల పంట రవాణాకు ప్రత్యేక రైళ్లు వెళు న్నాయి. మహారాష్ట్ర నుంచి అరటికాయలు, తమిళనాడు నుంచి కొబ్బరి రవాణా అవుతున్నాయి. కూరగాయలు, పండ్లకు ఏపీని హబ్‌గా చేసి, ఉత్పత్తుల రవాణాకు సీఎం ఆలోచిస్తున్నారు. అందుకు బ్యాంకులు సహకరించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు ఇవ్వాలి. అమరావతి నిర్మాణాన్ని భుజాలపై మోస్తున్న సీఎంను చూసి అంతా గర్వపడాలి. అనుకున్నట్లే అమరావతి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా." అని నిర్మలా సీతారామన్ అన్నారు.

## 'దిత్వా' తుపాను.. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 28)

'దిత్వా' తుపాను నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావం ఎక్కువగా చూపే జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. శని, ఆదివారాల్లో వచ్చే భారీవర్షాలతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. -మిగతా 2లో

## దేవతల రాజధానిని దెయ్యాలు నాశనం చేయాలని చూశాయి

గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని చూసిందన్న లోకేశ్
15 బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల శంకుస్థాపనపై మంత్రి హర్షం
అమరావతిలో పనులు జెట్ స్పీడ్‌లో జరుగుతున్నాయని వ్యాఖ్య
కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రశంసలు కురిపించిన లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 28)

రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణాలు జెట్ స్పీడ్‌లో సాగుతున్నాయని ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శుక్రవారం అమరావతిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 15 బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. రూ.1334 కోట్ల పెట్టుబడితో ఈ సంస్థలు తమ కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. -మిగతా 2లో

## ‘దిత్వా’ తుపాను.. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచించారు. ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని తెలిపారు. జిల్లాలు, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు.

## దేవతల రాజధానిని దెయ్యాలు నాశనం చేయాలని చూశాయి

“దేవతల రాజధాని అమరావతిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయి. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ప్రయత్నించారు” అని ఆయన ఆరోపించారు. ఒక్క వ్యక్తి కోసం రూ.450 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారని విమర్శించారు. రైతులు మాత్రం ‘ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని’ నినాదంతో పోరాడారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా ‘జై అమరావతి’ అంటూ ముందుకు సాగారని కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఈ రాజధానిని ఆపడం ఎవరి ఇంట్లో లైట్ స్విచ్ కాదని లోకేశ్ వ్యాఖ్యానించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆమె నిరాడంబరతకు హ్యాట్సాఫ్ చెబుతూ, మంగళగిరి చేనేత వస్త్రాలను ధరించి వాటికి ప్రచారం కల్పించారని ప్రశంసించారు. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు ఇవ్వడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవడంలో విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని వివరించారు.రాజధానిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేయనున్న ఈ ‘బ్యాంక్ స్ట్రీట్’ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలు జరుగుతాయని లోకేశ్ తెలిపారు.

## మన సుదర్శన చక్రం.. శత్రువులను నాశనం చేస్తుంది ఉడుపిలో ప్రధాని మోదీ

మోదీ అర్జునుడు..అంతకుముందు ఉడుపిలో మోదీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం కృష్ణ ఆలయానికి చేరుకున్న ప్రధానికి పుతిగే మఠాధిపతి సుగుణేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో అష్ట మఠాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కనకన కిండి (కిటికీ) నుంచి శ్రీకృష్ణుడి మూలవిరాట్‌ను మోదీ దర్శించుకున్నారు. అనంతరం లక్ష కంఠ భగవద్గీత పారాయణంలో ప్రధాని పాల్గొన్నారు. గీతలోని 10 శ్లోకాలను ఆయన అలవోకగా పఠించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. మోదీ అర్జునుడంటూ కొనియాడారు. ప్రధాని సేవలను ప్రశంసిస్తూ.. ‘భారత భాగ్య విధాత’ అనే బిరుదును ప్రదానం చేశారు.

## ఆ దేశాల నుంచి శాశ్వతంగా వలసల నిలిపివేత.. బాంబు పేల్చిన ట్రంప్

వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.“మనం (అమెరికా) సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే.. అమెరికావ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి

### మొదటి పేజీ తరువాయి

వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నా. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నాం. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం” అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం (అమెరికా కాలమానం ప్రకారం) కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు.పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అఫ్గానిస్థాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి.

## డిప్యూటీ సీఎం పవన్ రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి కదలికలు

సమయంలో, అధికారులతో సంభాషిస్తున్న సందర్భంలో, ఆ తర్వాత కార్యక్రమంలో సదురు వ్యక్తి పవన్ కల్యాణ్‌కు సమీపంలో సంచరించారు. అతడు రాజోలు నియోజకవర్గంలోని వైకాపా కార్యకర్త అని డిప్యూటీ సీఎం కార్యాలయానికి సమాచారం అందింది.దీంతో అధికారులు అతని వ్యవహార శైలి, కదలికపై అనుమానం వ్యక్తం చేస్తూ.. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అతడి కదలికలు, కార్యక్రమానికి జారీ చేసిన పాస్ అతడికి చేరడంపై సందేహాలను ఎస్పీకి వివరించారు. వెంటనే విచారణ చేపట్టి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కర్ణాటక వ్యవహారం.. సిద్ధు, డీకే దిల్లీ బాట?

మంత్రులతోనూ అధిష్ఠానం చర్చించనుంది.అయితే తనకు ఇంతవరకు ఏఐసీసీ నుంచి ఎలాంటి పిలుపు రాలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు. తనకు కూడా ఎలాంటి సమాచారం లేదని డీకే వెల్లడించారు. వ్యక్తిగత పనుల మీద శుక్రవారం ముంబయికి వెళున్నట్లు ఆయన ప్రకటించటం ఆసక్తికర అంశం. మరోవైపు అధిష్ఠానం నుంచి ఆహ్వానం అందుతుందని భావిస్తున్న ఆరుగురు సీనియర్ మంత్రులు గురువారం ముఖ్యమంత్రి నివాసంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వీరంతా అహింద (బలహీనవర్గాల) సముదాయానికి చెందినవారు. వారు సిద్ధరామయ్య నాయకత్వాన్ని కొనసాగించాలని అధిష్ఠానంతో చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

## గోదావరి పుష్కరాలు.. ఏర్పాట్లపై మంత్రి ఆనం సమీక్ష

ఏర్పాట్లు, సన్నాహాలపై మంత్రి సమీక్షించారు. గోదావరి నదీ పుష్కర స్నానాలు ఆచరించేందుకు 5 కోట్ల మందికిపైగా భక్తులు వస్తారన్న మంత్రి.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.పుష్కరాల కోసం అమలు చేయాల్సిన ప్రణాళిక, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైన నిధుల కేటాయించాలని, దీనిపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. గోదావరి పుష్కరాల-2027 అధికారిక లోగో డిజైన్ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం, ప్రోటోకాల్, విస్తృత పబ్లిసిటీ, అవగాహన కార్యక్రమాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణను త్వరలో పూర్తి చేసి ముఖ్యమంత్రికి అందిస్తామని మంత్రి తెలిపారు.ఘాట్‌ల ఏర్పాట్లు, శానిటేషన్ చర్యలు, మహిళలు దుస్తులు మార్చుకునే సౌకర్యాల ఏర్పాటు, టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక దర్శన ప్యాకేజీలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, రద్దీ నియంత్రణ చర్యలపై కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. ఫైర్ సర్వీస్, అత్యవసర సేవల సహకారంతో పాటు త్రాగునీరు, విద్యుత్ సదుపాయాల విస్తరణ, మెడికల్, హెల్త్ సదుపాయాలను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. అలాగే, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## దేశం గర్వపడేలా మరావతి రూపుదిద్దుకోవడం ఖాయం

అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఏపీ కీలకపాత్ర పోషిస్తుంది. ఏడు జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానమవుతాయి” అని చంద్రబాబు అన్నారు.

రైతుల నమ్మకమే రాజధాని నిర్మాణానికి పునాది: పవన్ కల్యాణ్

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతగానో సహకరిస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం జవాబుదారీతనంతో పని చేస్తోందన్నారు. బ్యాంకులన్నీ ఒకేచోట ఉండటం వల్ల వ్యాపార లావాదేవీలు, ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున జరుగుతాయన్నారు. “ రైతుల నమ్మకమే రాజధాని నిర్మాణానికి పునాది. ఇవాళ పునాదులు పడింది భవనాలకే కాదు. ఏపీ భవిష్యత్‌కు పడిన పునాదులు” అని పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరావతిలో సైంటిఫిక్ ప్లానిటోరియం ఏర్పాటుకు ఐఐఏ-సీఆర్డీఏ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ సమక్షంలో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు.

## ఖేలో ఇండియా పోటీల్లో మెరిసిన ఏకేయూ మహేశ్వరుడు

### అఖిల భారత స్థాయిలో వెండి పతకం కైవసం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

వెనుకబడిన ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విద్య, ఉద్యోగ, ఉపాధి, క్రీడా రంగాలలో ఉన్నతమైన అవకాశాలను కల్పించే నిమిత్తం ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఆర్థిక, పరిపాలన, గుర్తింపు తదితర విషయాలలో తల్లి పొత్తిళ్లలో ఉన్నప్పటికీ, క్రీడల పరంగా గత సంవత్సర కాలం నుంచి భారతావనిలో పేరుగాంచిన భారతీయ విశ్వ విద్యాలయాలతో నేరుగా పోటీ పడుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 24వ తేదీ నుంచి 29 వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని బిఖనూర్ నందు జరుగుతున్న పోటీలలో భాగంగా గురువారం నిర్వహించిన 79 కిలోల విభాగం వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన ఎన్. వెంకట మహేష్ తన ఆటలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ అంచెలంచెలుగా ముందుకు దూసుకొని వెళ్లి ఫైనల్ పోటీల్లో రన్నర్స్ గా నిలిచి వెండి పతకాన్ని సాధించడం జరిగింది. సదరు క్రీడాకారుడు మహేష్ చివరి వరకు తన ఆటలో ప్రదర్శించిన క్రీడా మెలుకువలు ఆశాజానాకంగా ఉన్నప్పటికీ చివరికి రన్నర్స్ గా నిలిచి వెండి పతకం సాధించడం జరిగింది. క్రీడాకారుడు మహేష్ కు కోచ్, టీం మేనేజర్ గా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ వ్యవహరించారు. వెండి పతక విజేత ఎన్.వి.మహేష్ ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ద్వారా గుర్తింపు పొందిన సి. ఎస్. పురం లోని బెల్లంకొండ డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతూ ఉన్నాడు. అఖిల భారత స్థాయిలో జరిగిన ఖేలో ఇండియా పోటీలలో తొలి ప్రయత్నం లోనే వెండి పతకాన్ని సాధించి ఎక్కడో తల్లి పొత్తిళ్లలో ఉన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి కీర్తి ప్రతిష్టలు తీసుకొని వచ్చిన మహేశ్వరుడు భవిష్యత్ లో ఇంకా అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించాలని ఆశిద్దాం.

## దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలి

### ప్రభుత్వానికి డాక్టర్ ఏలూరి వినతి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 28)

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురంను నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ నిర్ణయం ప్రాంతీయ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే జిల్లా ఏర్పాటులో భౌగోళిక సరిహద్దులను మరోమారు సమీక్షించి ప్రజలకు వ్యయప్రయాసలు లేకుండా చూడాలని ఆయన కోరారు.. దర్శి నియోజకవర్గాన్ని యథావిధిగా ప్రకాశం జిల్లాలో ఉంచడం సరికాదని అన్నారు. దర్శి ప్రాంతంలోని కురిచేడు, దొనకొండ మండలాలు మార్కాపురానికి కేవలం 30 కిలోమీటర్ల పరిధిలో ఉండగా, ప్రస్తుతం ఉన్న ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు 84 కిలోమీటర్ల దూరంలో ఉండటం ప్రజలకు ఎన్నో సమస్యలను సృష్టిస్తోందని తెలిపారు. చిన్న చిన్న ప్రభుత్వ పనులు, రెవెన్యూ, పోలీస్ అంశాలు, విద్యా శాఖ, ఆరోగ్య సేవలు, జిల్లా స్థాయి కార్యాలయాల్లో జరిగే కార్యకలాపాల కోసం ప్రజలు రోజంతా ప్రయాణం చేయాల్సి వస్తోందని, ఇది వారి శారీరక, ఆర్థిక భారం పెంచుతోందని ఏలూరి వివరించారు. అత్యవసర వైద్య సేవలు అవసరం ఉన్నప్పుడు ఒంగోలు చేరేలోపే ప్రాణహాని ప్రమాదం ఏర్పడే సందర్భాలు ఎన్నో ఉన్నాయని కూడా ఆయన గుర్తు చేశారు. మరోవైపు, ఈ ప్రాంత ప్రజల వాణిజ్య, వ్యవసాయ కార్యకలాపాలు, రోజువారీ జీవన విధానం సహజంగానే మార్కాపురంతో అనుసంధానమై ఉందని.. తద్వారా మార్కాపురం జిల్లాలో దర్శిని చేర్చితే అభివృద్ధి వేగం మరింత పెరుగుతుందని డాక్టర్ ఏలూరి



తెలిపారు. దొనకొండ ప్రాంతంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మార్కాపురాన్ని త్వరలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మార్చే సామర్థ్యం లేకపోలేదని అభిప్రాయపడ్డారు.. పరిశ్రమల విస్తరణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పురోగతి, కొత్త పెట్టుబడుల దిశగా జరుగుతున్న చర్యలు దర్శి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టు దర్శి ప్రజలకు జీవనాడిగా నిలవగలదని, మార్కాపురం జిల్లాలో కలిస్తే ఈ ప్రాజెక్టుతో సంబంధిత ఇంజనీరింగ్, పర్యవేక్షణ, నిధుల విడుదల, నిర్మాణ వేగం వంటి అంశాలు మరింత చిత్తశుద్ధితో ముందుకు సాగుతాయని ఏలూరి వెల్లడించారు. వెలిగొండతో దర్శి రైతులకు సాగునీరు అందే అవకాశాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శిని మార్కాపురం జిల్లాలోనే కలపాలని ప్రజలు, రైతు సంఘాలు, మేధావులు, ఉపాధ్యాయులు, వ్యాపార వేత్తలు పెద్దఎత్తున కోరుతున్నారని డాక్టర్ ఏలూరి తెలిపారు. గ్రామాల నుంచి వస్తున్న అభిప్రాయాలు ప్రజలు తమ దైనందిన కార్యకలాపాలు, విద్య, ఉద్యోగ, ఆరోగ్య సేవలు, వ్యాపారం అన్నీ మార్కాపురంతోనే ముడిపడి ఉన్నట్లు స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. కురిచేడు, దొనకొండ, అంబవరం, సోమలమ్మగుంట, రామాపురం, పోదు, అరవపల్లి వంటి గ్రామాల ప్రజలు మార్కాపురం చేరుకోవడం ఎంతో సులభమని, అదే కారణంగా కొత్త జిల్లాలో తమ ప్రాంతాన్ని కలపాలని ఆతృతగా కోరుతున్నారని ఆయన వివరించారు. ప్రజల ఆకాంక్షను గౌరవించి దర్శిని మార్కాపురం జిల్లాలో చేర్చితే ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుందని, ఈ నిర్ణయం రాజకీయ పరంగా కాకుండా పూర్తిగా ప్రజా ప్రయోజనమేనని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## జిల్లాలో అత్యధిక ఉపాధ్యాయ సభ్యత్వం

### నమోదు చేసిన మండలంగా గిద్దలూరు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

జిల్లాలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టీ.ఎఫ్) ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ సంవత్సరం జూలై మాసంలో ప్రారంభించారు. గిద్దలూరు మండల అధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ల ఆధ్వర్యంలో గిద్దలూరు మండల పరిధిలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత, ఎయిడెడ్ మరియు ట్రైబల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను 380 మందిని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులుగా చేర్పించి జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన మండలంగా గిద్దలూరు మండల శాఖ రికార్డు సాధించింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పిచ్చయ్య మాట్లాడుతూ ఈ రికార్డు సాధించడానికి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి మార్గదర్శకత్వం లోపాటు సీనియర్ సంఘ నాయకులు మరియు మండల శాఖ బాధ్యుల



సహకారంతో అందరం సమిష్టిగా కృషి చేశామన్నారు. సభ్యులుగా చేరిన ఉపాధ్యాయులకు వృత్తిపరమైన విషయాలల్లో సహకారాన్ని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేస్తుందన్నారు. సభ్యులకు వృత్తిపరమైన సమాచారాన్ని, ఆన్లైన్ పనులను యూ.టి.ఎఫ్ కార్యాలయంలో చేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో సహకరించిన సభ్యులకు, సీనియర్ నాయకులకు మండల శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమణారెడ్డి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, ఉపాధ్యక్షులు ఖాదర్, ట్రెజరర్ సుబ్బరాయుడు, సంఘ నాయకులు మహానంది రెడ్డి, రంగారెడ్డి, రామచంద్ర రెడ్డి, ఆవులరాజు, బాల వెంకటేశ్వర్లు, సభ్యులు హకీం, మస్తాన్, ప్రతాప్ రెడ్డి సలాం షేర్ ఖాన్, రంగనాయకులు,జీవన్, ఆరీప్ తదితరులు పాల్గొని మండల శాఖ ను అభినందించారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జిల్లా వచ్చిందని సంబరాలా...!

## పక్క నియోజకవర్గానికి దేవాలయాలు తరలిపోతుంటే ఎమ్మెల్యే కందుల ఏం చేస్తున్నారు?

పొదిలి ప్రజల మనోభావాలు దెబ్బతీయొద్దు

అధికారం ఉందని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తారా?

పదవులు ముఖ్యం కాదు ప్రజల మనోభావాలు ముఖ్యం

న్యాయపోరాటినికైనా సిద్ధం

మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 28)

జిల్లా వచ్చిందని సంబరాలు చేసుకోవడం కాదు....పొదిలి ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా పొదిలి కొండ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మర్రిపూడి దేవాలయాల సమూహంలో మారుస్తున్నట్లు ప్రభుత్వం జీఓ విడుదల చేసేలా చర్యలు తీసుకున్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, అందుకు మౌనంగా ఉన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పై గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక శ్రీ మంజునాథ ఎసి ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చారిత్రిక, భౌగోళిక, క్షేత్ర ప్రాశస్త్యాన్ని కాదని అధికారం ముసుగులో పవిత్ర ఆలయాలను, వాటి ఆలనాపాలనలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం అధికార కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకించి మంత్రి డోలా శ్రీ బాల వీరంజనేయస్వామికి తగదని హితవు పలికారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రసిద్ధ శ్రీ పృధ్వీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నియోజకవర్గం మారుతుంటే స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. పొదిలి కొండ ఈ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మర్రిపూడి దేవాలయాల సమూహంలో మారుస్తున్నట్లు మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రకటన చేస్తే ఎమ్మెల్యే కందుల ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వెంకటగిరి రాజా వారి కాలం నుంచి నేటి రెవెన్యూ వ్యవస్థల వరకు పొదిలి కొండ పొదిలి నగర పంచాయతీ పరిధిలో ఉందన్నారు. ఫారెస్టు రికార్డుల ప్రకారం కూడా పొదిలి బీట్‌లో 347 కంపార్ట్‌మెంట్‌గా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు దేవస్థానం యొక్క ఆలయ కార్యనిర్వహణ అధికారి పొదిలి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రి ఓ బాధ్యత కల్గిన వ్యక్తిగా ఈ ప్రాంత వాసుల మనోభావాలను దెబ్బతీస్తూ ఆయనకున్న అధికార దర్పంతో మార్కాపురం (తరువాయి 4లో...)

# రైతులను ధనవంతులను చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, నవంబర్ 28)

రైతులను ధనవంతులను చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెదారికట్ల గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో " రైతన్న మీకోసం" కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అప్పటి వైసిపి పాలకులు నూతన జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అప్పట్లో 63 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు, నిరాహార దీక్షలు నిర్వహించామని, చివరకు పోలీసులను అడ్డుపెట్టి తమని అరెస్టు చేశారని గుర్తు చేశారు. అప్పడు మా పెద్దాయన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురంలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న చోటే మార్కాపురం నూతన జిల్లాను ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీకి కట్టుబడి ఇప్పుడు మార్కాపురం జిల్లా ప్రకటించారని, ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటారన్నారు. గత వైసిపి పాలకులు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రాజెక్టును ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు. వచ్చే ఏడాది లోపు మార్కాపురం ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు అందిస్తామన్నారు. అదే విధంగా మండలంలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలతో (తరువాయి 4లో...)

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పెంపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు 12.01.2025 నుండి 01.31.2026 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గాని ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కే ఎస్ విశ్వనాథన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం నవంబర్ 30 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పని చేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మరో రెండు నెలలు పాటు 12.01.2025 నుండి 01.31.2026 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని సమాచార పౌర సంబంధాలశాఖ సంచాలకులు తెలియజేశారు.




# ఒంగోలులో రాజు వెడ్స్ రాంబాయి చిత్ర యూనిట్ సందడి

## హీరో, హీరోయిన్‌లను తిలకించేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు

సినిమాను ఆదరిస్తున్నందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపిన చిత్ర యూనిట్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

ఈ నెల 21వ తేదీన విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి చిత్ర యూనిట్ ఒంగోలులో శుక్రవారం హల్చల్ చేసింది. గోపి థియేటర్ యజమాని బచ్చల శివప్రసాద్ చిత్ర యూనిట్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హీరో చైతన్య జొన్నలగడ్డ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్ని అందించిన ప్రేక్షక దేవుళ్లకు ధన్యవాదాలు తెలిపారు. మీ అభిమానం ఉంటే మరిన్ని గొప్ప సినిమాలు చేస్తానని హామీ ఇచ్చారు. అమెరికాలో ఉన్నప్పుడు ఈ సినిమాకు తనకు అవకాశం (తరువాయి 4లో...)



# అదుపుతప్పి ఆర్టీసీ బస్సు బోల్తా

## బస్సులో ఉన్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు

అత్యవసర చికిత్స కోసం

మార్కాపురం ఏరియా హాస్పిటల్‌కి తరలింపు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 28)

మండలంలోని మద్దలకట్ట - సానికవరం గ్రామాల మధ్య నూజివీడు డిపోకు చెందిన బస్సు మద్దలకట్ట గ్రామం దాటాక బోల్తాపడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నూజివీడు నుంచి శ్రీశైలం వెళ్లే సర్వీస్ శ్రీశైలం వస్తుండగా బస్సు స్టీరింగ్ తిరగకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. బస్సు గుమ్మం వైపు పొలంలో పడటంతో ప్రయాణికులు బయటకు వచ్చేందుకు వీలులేకుండా మారింది. దీంతో డ్రైవర్ ముందున్న అద్దం పగలగొట్టి అందరు బయటక వచ్చారు. ఈ బస్సులో 40 మంది ప్రయాణిస్తుండగా (తరువాయి 4లో...)

## "రైతన్న మీకోసం'తో వ్యవసాయాభివృద్ధికి మరింత తోడ్పాటు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 28)
మండలంలోని మణికేశ్వరం గ్రామంలో శుక్రవారం రైతన్న మీకోసం పై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి కరపత్రాల ద్వారా రైతులకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. రైతు పండించిన పంటలు, అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మొదలగు విషయాల గురించి రైతుల దగ్గర నుంచి సమాచారం సేకరించడం జరిగిందన్నారు. తెదేపా నేత కరిముల్లా మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా-మీకోసం' కార్యక్రమం రైతులకు మరింత తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సందేహాలను నివృత్తి చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి కూడా తోడ్పడుతుందని, రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బడావలి, ఈసువలి, మాథ్యూస్, ఈసు, మస్తాన్‌రెడ్డి, అంజయ్య, అబ్రహం, ఫకీర్, ఉస్మాన్, ప్రకాష్, హనుమరెడ్డి, సచివాలయ అధికారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం శ్రీ అయ్యప్పస్వామి వారి నగరోత్సవం



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 28)
రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం రాత్రికి హరిహర సుత అయ్యప్పస్వామి వారి నగరోత్సవం మహా పడి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ధర్మకర్తల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ అయ్యప్పస్వామి వారికి గంగ పూజ,గణపతి పూజ,మండపారాధన తదుపరి ఋత్వికుల వేద మంత్రాలతో మాజీమంత్రి శిద్దా రాఘవరావు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి పంచామృత, సుగంధ ద్రవ్యాల అభిషేకాలు, అర్చనలు మంగళ నీరాజనాలు, ఆశీర్వాదాలు,ప్రసాద వినియోగం అనంతరం సర్వ దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు.

**అయ్యప్పస్వామి నగరోత్సవం**

ప్రతి ఏటా అత్యంత వైభవంగా సర్వ దీక్ష స్వాములు,చిన్నారుల,మహిళలజ్యోతులతో నిర్వహించే శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం ఆదివారం రాత్రి 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు భక్తులకు తెలియచేసారు.శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుండి ప్రారంభం అయ్యి చీమకుర్తి ప్రధాన రహదారి కుండా మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగుతుంది అని తెలిపారు.నగరోత్సవంలో భజన బృందాల భక్తి పాటలు, మహిళా భక్తుల కోలాటాలు, బాజా బజంత్రీలు,డప్పు విన్యాసాలు, కళాకారుల వేష ధారణలు ,సర్వ దీక్ష స్వాముల అయ్యప్పస్వామి భక్తి పాటలు, విద్యుత్ దీపాలతో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువలా నిర్వహిస్తూన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం నగరోత్సవంలో పాల్గొన్న భక్తులు, చిన్నారులకు శిద్దా రాఘవరావు దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రసాదాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**మహా పడి భజన, స్వాములకు బిక్ష**

ఆదివారం రాత్రి నగరోత్సవం అనంతరం రాత్రి 9 గంటలకు సర్వ దీక్షా స్వాములు, అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, గోపాల గురుస్వామి ఆధ్వర్యంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులచే శ్రీ అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహిస్తునట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధుల తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్, శ్రీ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాములకు అల్పాహారం, తీర్థప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలియచేసారు.

**సర్వ దీక్షాస్వాములకు, భక్తులకు ఆహ్వానం**

ఆదివారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగే శ్రీ అయ్యప్పస్వామి కలశ పూజ, అభిషేకాలు, నగరోత్సవం, మహా పడి పూజ కార్యక్రమంలో సర్వ దీక్షా స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి, దేవదేవుని ఆశీస్సులతో స్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ధర్మ కర్తలు ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా వచ్చిందని సంబరాలా...!

నియోజకవర్గ పరిధిలో ఉన్న పొదిలి కొండ దేవస్థానాన్ని మంత్రి మండలానికి మార్చుకోవడం దారుణమన్నారు. దీంతో పాటు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఉన్న ఈఓ స్థానాన్ని తీసివేసి మర్రిపూడి ప్రాంతానికి మార్చడం దురదృష్టకరమన్నారు. ఇది ఒక మండలానికో, చిన్న దేవస్థానానికి సంబంధించిన విషయం కాదని, ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయమన్నారు. చరిత్ర చూసినా పొదిలి కొండ లక్ష్మి నరసింహస్వామి పొదిలి ప్రాంత ప్రజల ఇలవేల్పుగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా మంత్రి స్వామి వారు తీసుకువచ్చిన జీఓను రద్దు చేసి ఇప్పటి వరకు ఏ విధంగా పొదిలి కొండ ఉందో దానిని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పొదిలి ఆలయ ఈఓను గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈఓగా కొనసాగించాలన్నారు. ప్రజల పక్షాన వైసీపీ నిలుస్తుందన్నారు. ఈ విషయంలో ఎంతటి పోరాటనికైనా వీసీపీ పార్టీ సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వం కూడా పునరాలోచన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. జిల్లా ఇచ్చినట్లే ఇచ్చి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదు ప్రజల మనోభావాలు ముఖ్యమన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేలే పొదిలి కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీలను కూడా ఏర్పాటు చేస్తున్నారన్న విషయం మర్చిపోవద్దన్నారు. ఇంత దుర్మార్గంగా జిల్లా ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల కోసం మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన వాటిని కూడా కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమన్నారు.

జిల్లా ఇచ్చి వనరులు తొలగించడం భావ్యం కాదన్నారు. జిల్లా ఇచ్చారని సంబరాలు చేసుకుంటున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పొదిలి కొండ దేవస్థానమైన శ్రీ పృద్విలాపురి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానాన్ని పక్క జిల్లా వారు తీసుకుపోతుంటే మీరేం చేస్తున్నారు. మనకున్న వనరులు, హక్కులను కాలరాయకుండా ఎమ్మెల్యే చూడాలన్నారు. ఇంకా ప్రజలకు మేలు చేస్తే మీకు రాజకీయంగా ఉపయోగం ఉంటుందన్నారు. మంచి పనులు చేయండి...ప్రజల మన్ననలు పొందండి. జిల్లా తెచ్చామని పండుగ చేయడం కాదు...25 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న మీకు పొదిలి కొండ దేవాలయం ఎవరి పరిధిలో ఉందో తెలియదా అని సూటిగా ప్రశ్నించారు. మీ మంత్రి ఆయన నియోజకవర్గంలో పొదిలి కొండ ఉందని దేవాలయాన్ని ఆయన తీసుకుపోతుంటే మీరెందుకు మౌనంగా ఉన్నారన్నారు. దీనిని కాపాడాల్సిన బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు. దయచేసి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని పొదిలి కొండ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానాన్ని పొదిలి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌లో కి తీసుకురావాలని కోరారు. వివాదం కాకుండా మీరే మీ పార్టీ పెద్దలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కందులను కోరారు. లేని పక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకు ప్రజా పోరాటంగా తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే న్యాయ వ్యవస్థ తలుపులు కూడా తట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మండల, పట్టణ, కొనకనమిట్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులను ధనవంతులను చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం







రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మిస్తున్నామని, త్వరలో వందలాది మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. మొన్నటికి మొన్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నియోజకవర్గంలో 32,965 మంది రైతులకు దాదాపు రూ.65 కోట్ల తొంబై ఐదు లక్షల రూపాయలు రైతులు ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని అన్నారు. మొన్నటికి మొన్న సంభవించిన తుఫాన్ వచ్చినప్పుడు ఒకపక్క తెలుగుదేశం కార్యకర్తలు, ఒకపక్క అధికారులు నియోజకవర్గంలో ఎక్కడ ప్రాణనష్టం, ఆస్తి నష్టం లేకుండా కాపాడగలిగామన్నారు. కానీ ఈ వైసీపీ నాయకులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంటూ ఊర్లో బిర్యానీ పొట్లాలు పంచుతూ సంతకాల సేకరణ చేపట్టారన్నారు. ప్రజలు తుఫాన్‌తో ఇబ్బంది పడుతుంటే వీరికి సంతకాల సేకరణ అవసరమా అని అన్నారు. ఇక నిరుద్యోగ యువత కోసం రూ.9.75 లక్షల కోట్ల పెట్టుబడితో సుమారు నాలుగు లక్షల 70 వేల ఉద్యోగాలు ఇప్పటికే ఇచ్చామని గుర్తు చేశారు. ఇక రైతులు పంట మార్పిడి పద్ధతులు అనుసరించి వ్యవసాయం చేయాలని తమ పంట ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు అమ్మాలని సూచించారు. అనంతరం మార్కాపురం జిల్లా ప్రకటించినందుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తెలుగుదేశం, నాయకులు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సురేష్, మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముప్వ కాటం రాజు, మాదాలవారిపాలెం సొసైటీ ఛైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో రాజు వెడ్స్ రాంబాయి చిత్ర యూనిట్ సందడి







వచ్చిందన్నారు. చిన్న సీన్ చేసి పంపిస్తే దర్శకుడు దాన్ని చూసి ఓకే చెప్పారన్నారు. సినిమా కోసం రెండేళ్లకు పైగా కష్టపడ్డామన్నారు. ఈరోజు నా క్యారెక్టర్ తో పాటు మిగిలిన వారుకి కూడా వస్తున్న గుర్తింపు చూసిన తర్వాత కష్టమంతా మర్చిపోయామన్నారు. ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చినందుకు థాంక్యూ అని చెప్పుకొచ్చారు. హీరోయిన్ అనిత చౌదరి మాట్లాడుతూ ఈ సినిమాతో తనకు మంచి గుర్తింపు వచ్చింది అన్నారు. సినిమాను చూసిన ప్రతి ఒక్కరూ తనకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నారన్నారు. ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కు, నిర్మాతకు తన ధన్యవాదాలు తెలిపారు. సినిమాను మరింత సక్సెస్ చేయాలని, థియేటర్లకు వచ్చి సినిమా చూడాలని కోరారు. ఈ సందర్భంహీరో హీరోయిన్లుగా ప్రేక్షకుల కోరిక మేరకు హీరో, హీరోయిన్లు సినిమాలోని పాటలకు డాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా దర్శకులు సాయి, కాంపాటి, నిర్మాత వేణు ఉడుగుల, సినిమాలోని నటి, నటులు, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆర్టీసీ బస్సు బోల్తా

అందరికీ గాయాలయ్యాయి. వారికి మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన పై ఆర్టీసీ అధికారులు, పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు స్థానిక చుట్టుపక్కల రైతులతో మాట్లాడి క్షతగాత్రులకు వైద్యంతో పాటు ఇతర సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వంగా కలిసిన బలిజ సేవా సంఘం నాయకుడు ప్రసాద్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 28)
ఏపిఐఐసి డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి, సూపర్ క్లాస్ కాంట్రాక్టర్ వద్దిబోయిన సాయి కిరణ్‌రెడ్డి ఇరువురిని బద్వేల్ బలిజ సంఘ నాయకులు ప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారి ఆధ్వర్యంలో గోపవరం మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి రుద్రాంపేట శివాలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. టిడిపి ప్రభుత్వం అతని సేవలను గుర్తించి ఏపీఐఐసి డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు బలిజ సంఘ అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, ఉపాధ్యక్షులు కొరపాటి సురేంద్ర రాయల్, పెరుగు వెంకటయ్య రాయల్, విశ్వహిందూ పరిషత్ బద్వేల్ ప్రకండ, మాజీ బలిజ సంఘ అధ్యక్షుడు డి వి వారి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పూలే వర్ధంతికి నివాళి బదులు నీళ్లొదిలిన కూటమి ప్రభుత్వం

## చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించటమే పూలేకు నిజమైన నివాళి
## కుల గణన జరిపి జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు అమలు చేయాలి
## పూలే 135వ వర్ధంతి సభలో దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించటమే పూలేకు నిజమైన నివాళి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు అన్నారు. శుక్రవారం ఒంగోలు కొత్త మార్కెట్ ఎదురుగా ఉన్న పూలే విగ్రహం వద్ద పూలే 135వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పూలేకు నివాళి అర్పించిన అనంతరం నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ పూలే బహుజన హక్కుల వేగుచుక్క అన్నారు. 1827 ఏప్రిల్ 11 న పూణేలో జన్మించిన జ్యోతిబాపూలే బహుజనుల మానవ హక్కులకై పోరాటం చేస్తూ మహాత్ముడుగా మారి 1890 నవంబర్ 28న మరణించారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి రాకముందు దేశంలో బహుజనులను పశువుల కన్నా హీనంగా చూసేవారన్నారు. అగ్రకులాల ఆధిపత్యం, మనువాద భావజాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీలను అంటరాని వారిగా చూసేవారన్నారు. బ్రాహ్మణ భావజాలంతో శూద్రులను అన్ని రంగాల్లో అణిచివేశారన్నారు. విద్యాధికుడైన జ్యోతిబా పూలే ఆనాటి కాలంలో మనువాదానికి ఎదురు తిరిగి దళిత బహుజనులకు విద్య నేర్పి విజ్ఞానం వైపు నడిపించారన్నారు. తన భార్య సావిత్రిబాపూలేను ఉపాధ్యాయురాలని చేసి అంటరాని వారికి పాఠశాలలు పెట్టించారన్నారు. శిశు హత్యలను నివారించి



శరణాలయాలు ఏర్పాటు చేసి వారిని చదివించిన మహాత్ముడుపూలే అన్నారు. అవిద్యకు అజ్ఞానానికి మూఢనమ్మకాలకు చదువే శరణ్యమని బహుజనులకు విద్యాలయాలు ఏర్పాటు చేసిన మహాత్మ పూలే చరితార్థుడన్నారు. తన ఇంట్లో తవ్వించిన బావిని అంటరాని వారికి అంకితం చేసిన జ్యోతిబాపూలే అన్నారు. ఆనాటి బహుజనుల బానిసత్వంపై గులాం గిరి, చర్నాకోలా అను రచనలు చేసి పూలే సామాజిక చైతన్యాన్ని రగిలించాడు అన్నారు. పూలే వితంతువులకు పునర్వివాహాలు జరిపించిన సంఘసంస్కర్త అన్నారు. విద్య అనే ఆయుధంతో మనువాదం పై దండెత్తిన మహాత్ముడు పూలే. తన రచనలు పోరాటాలతో జీవించి ఉన్నంతకాలం మనువాదానికి వ్యతిరేకంగా మానవ హక్కుల కోసం ఉద్యమించిన మహాయోధుడు పూలే. అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ తనకు బుద్ధుడు, కబీర్ లతోపాటు మహాత్మ మూడో గురువు అని ప్రకటించుకున్నారన్నారు. అంతేకాకుండా పూలే పెంపుడు కొడుకు యశ్వంతరావు పేరును తన కొడుకు యశ్వంత్ అంబేద్కర్ గా పెట్టుకున్నారన్నారు. పూలే విగ్రహాలకు దండలు వేసి దండాలు పెడితే సరిపోదని అగ్రకుల పాలకులు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఇచ్చినట్టే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా బీసీలకు జనాభా నిష్పత్తిన సీట్లు ఇవ్వాలని నీలం నాగేంద్రం అన్నారు. జనాభా లెక్కలు లేకుండా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు నమోదు చేస్తున్న మోడీ కులగణన చేసి జనాభా నిష్పత్తిన విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీ ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని అదే మహాత్మ పూలేకు నిజమైన నివాళి అని నీలం నాగేంద్ర ధ్వజమెత్తారు. సంఘసంస్కర్త, నిజమైన మహాత్మ జ్యోతి బా పూలే వర్ధంతి సభకు కూడా జిల్లా ఉన్నత అధికారులు హాజరు కాకపోవటం ఆయన్ను అవమానపరచటమే అన్నారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయకపోవడం అగ్రకుల మనువాద వివక్ష అన్నారు. దళిత నాయకులు కాకుమాను రవితో కలిసి నాగేంద్ర రావు పూలేకు నివాళి అర్పించారు.

# ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే దామచర్ల









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)
ప్రజల సమస్యలు తెలుసుకొని వారి నుండి నేరుగా వినతులు స్వీకరించారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు.

ఒంగోలు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా ధర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నారు.

# మహాత్మ జ్యోతిరావ్ పూలే 135 వ వర్ధంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 28)

బద్వేలు పట్టణంలో గల శుక్రవారం మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద ఆయన 135వ వర్ధంతి వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటి ఛైర్మెన్ బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించి నవంబర్ 28,1890 లో మరణించారు.విద్యకు దూరంగా వున్న ఆనాటి ప్రజలందరూ విద్యావంతులు కావాలని, ముఖ్యంగా మహిళలు విద్యావంతులు అయితే కుటుంబము దేశమూ అభివృద్ధి చెందుతుందని తన భార్య సావిత్రి బాయి పూలేకు విద్యనేర్పి పూణేలో 1848 లో భారతదేశం లోనే ప్రప్రధమ బాలికల పాఠశాలను ఏర్పాటుచేసిన గొప్ప సంఘసంస్కర్త, ప్రజల చేత మహాత్మ అని బిరుదు పొంది రైతుల, కార్మికుల, పేద, బడుగు బలహీన వర్గాల అసమానతలను నిర్మూలనకు అహర్నిశలు కృషిచేసిన సంఘసంస్కర్త అని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో గల అన్ని నియోజక వర్గాల్లో పూలే బి.సి భవనాలను నిర్మించి బిసిల ఐక్యతకు, చైతన్యానికి, అభివృద్ధికి కృషిచేయాలన్నారు. అనంతరం ఎఆరయస్ రతన్ టాటా ఫౌండేషన్ పేద తండ్రి లేని ముస్లిం విద్యార్థినికి గురుమూర్తి, గోపాలస్వామి, సతీష్‌రెడ్డి ఆర్థిక సహాయం, పెన్నులు పుస్తకాలు, దివ్యాంగుల అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్‌కు డిశంబర్‌లో జరుగు ప్రపంచ దివ్యాంగుల కార్యక్లమానికి ఆర్థిక సహాయం చేశారు. చివరగా పర్యావరణ పరిరక్షకులు, సామాజిక సేవకులు, సీనియర్ బిజెపి నాయకులు పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డికి దుశ్శాలువా, రతన్ టాటా జ్ఞాపికతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటీ ఛైర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, విగ్రహ నిర్మాణ కమిటి వైస్ ఛైర్మెన్ వజ్రాల వెంకటస్వామి, పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, ఆవాజ్ అధ్యక్ష కార్యదర్శులు యస్ఎ సత్తార్, అన్వర్ బాష, ఛాన్ భాష, పట్టణ అభివృద్ధి సొసైటి ఉపాధ్యక్షులు కెవి సుబ్బారావు, గనుమంతు రాజేష్, శ్రీనివాసులురెడ్డి, మరాఠా జాతీయ అధ్యక్షులు బియంకె సాగర్, యస్‌సి, యస్‌టి మానిటరింగ్ కమిటి సభ్యులు నారాయణ, దళిత సంఘాల నాయకులు ఓయస్‌వి ప్రసాద్, రామసుబ్బయ్య, పిచ్చయ్య, కేశవయ్య, వెంకటరమణ, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం, సుభాన్ బీ, దివ్యాంగుల అధ్యక్షులు ఓబులేశ్, తదితర ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.

# మోడీకు హఠావ్.. సమ్మిదాన్ బచావ్

## రాష్ట్రంలో కూటమి చేస్తున్న అరాచకాలను ఎండగడతాం
## ప్రత్యేక ప్యాకేజీ పై నోరు మెదపని అధికార పక్షం ప్రతిపక్షం
## కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్న ప్రజలు
## వ్యవస్థలు నాడు జాతీయం-నేడు ప్రైవేటు పరం
## ఏఐసిసి కార్యదర్శి, జిల్లా పరిశీలకు నదీమ్ జావేద్, ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐసీసీ ముఖ్య కార్యదర్శి ప్రకాశం జిల్లా పరిశీలకులు నదీమ్ జావేద్, ఏఐసిసి కార్యదర్శి ఏపీ ఇన్చార్జ్ గణేష్ యాదవ్ పిసిసి సమన్వయ కర్తలు డాక్టర్ రాచకొండ జాన్ బాబు, ఏపీసీసీ కార్యదర్శి,ఏపీ ఇంచార్జి గణేష్ యాదవ్, రాణి మేకల సతీష్ పాల్గొన్నారు. నదీమ్ జావేద్, గణేష్ యాదవ్ లు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి దేశ ప్రజా ప్రయోజనాల కోసం దేశ అభివృద్ధి లక్ష్యంగా, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన చేసి,నేటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఐటీ సెక్టర్, బ్యాంకులు జాతీయం, రైతులకు,కూలీలకు, మహిళలకు,వృద్ధులకు, విద్యార్థులకు,అభయ హస్తంలా భరోసాతో నిలిచిన కాంగ్రెస్ పార్టీపై దొంగ వాట్లతో గద్దెనెక్కిన నరేంద్ర మోడీ పరిపాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలో ఉందని నదీమ్ జావెద్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో ప్రధాన మంత్రులు,ముఖ్యమంత్రులు ఎంతోమంది పరిపాలన చేసిన సంక్షేమం అందించే ఒకే నినాదంతో పరిపాలన సాగించారని,కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రతి వ్యవస్థను జాతీయం చేసి ప్రజలకు జవాబుదారీ తనంతో పనిచేస్తే, నేడు బిజెపి ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ప్రతి వ్యవస్థను ప్రైవేట్ పరం చేస్తూ, కార్పొరేట్ శక్తులతో చేయి కలిపి, పేద ప్రజలను ఆర్థికంగా అణగదొక్కుతున్న మోడీకి నదీమ్ జావెద్, గణేష్ యాదవ్‌లు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్యాకేజీ విషయంపై నోరు మెదపకుండా అధికార పక్షం,ప్రతిపక్షం బిజెపికి తొత్తులుగా ఉంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని,బిజెపి కూటమి ప్రభుత్వాలు చేస్తున్న, అరాచకాలను ఎండ గడతామని హెచ్చరించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సాక్షిగా ప్రజలకు సుపరిపాలన అందించేది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి బి ఆర్ గౌస్, దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ కేకేసి రాష్ట్ర చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా ఎస్‌సి చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, కేకేసి జనరల్ సెక్రటరీ సుదీర్ వర్మ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రవూఫ్, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# 29న శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి భక్తులచే స్వర్ణ పద్మ పీఠం సమర్పణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఈ నెల 29వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు భక్తులచే స్వర్ణ పద్మ పీఠం సమర్పణ కార్యక్రమం జరుగుతుందని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు తెలిపారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# ప్రజలకు నిత్యవసర సరుకులు అందజేత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

కొత్తపట్నం మండలం కే.పల్లెపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం మెంథా తుఫాన్ ప్రభావం వలన నష్టపోయిన మత్స్యకార ప్రజలకు ప్రభుత్వ సహాయం అందించింది. అందులో భాగంగా ప్రజలకు నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, నూనె, కూరగాయలు, ఉల్లిపాయలు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఎమ్మార్వో, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.20 లక్షలు అందజేత

## వైపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 28)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి నేడు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు సుమారు 20 లక్షలు పైగా ఆర్థిక సాయం చేసినట్లు ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు తెలిపారు. శుక్రవారం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 21 మందికి 20,92,730 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీల అధ్యక్షుడు చిట్యాల వెంగల్‌రెడ్డి, పోట్ల గోవిందు, వలవరాజు, శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగినాటి శీను, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పూలే సమతా భావజాలమే ఈ దేశానికి ఆదర్శం

## ఏకేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ హరిబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. యూనివర్సిటీ రిజిస్టర్ హరిబాబు అతిథి ఉపన్యాసం చేస్తూ పూలే మొట్టమొదటి స్త్రీ విద్య కు నాంది పలికిన మహోన్నతుడని ఆనాటి సాంఘిక దురాచారాలను అసమానతలను ప్రతిఘటించి సామాజిక సంస్కరణ ఉద్యమానికి మొట్టమొదట పోరాడినటువంటి పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథి ప్రొఫెసర్ జి రాజమోహన్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆదర్శవంతమైన వ్యక్తి అని పూలే ఆనాటి ఆధిపత్యం కులాలను పెత్తందారితనాన్ని ఏదిరించిన వ్యక్తి అని వారి భార్యకు చదువు నేర్పి అణగారిని వర్గాల వారి ప్రాంతాలలో పాఠశాలలో నెలకొల్పి సావిత్రిబాయితో విద్యను ఆదరించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథి సిఈ సోమశేఖర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధన సమాజాన్ని స్థాపించి సామాజిక బలహీన వర్గాలకు విద్యను అందించి వారిలో సాంఘిక దురాచారాలను సాంఘిక అంతరాలను నిర్మూలించిన గొప్ప సంఘసంస్కర్త అని ఆధునిక సమాజంగా మార్పుకు అహర్నిశలు కృషి చేసినటువంటి వ్యక్తిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి ఎన్ఎస్ఎస్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే పునర్వివాలను ప్రోత్సహించారు. వారి రచనలు గులాం గిరి, సెంద్రకోలా మొదలు రచనలు సమాజాన్ని చైతన్య పరిచి, ఆంగ్ల విద్యను అణగారిన వర్గాలకు అందించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నా గురువులలో పూలే ఒకరిని, మహాత్మా అనేది ప్రజలు ఇచ్చిన బిరుదు అని తెలిపారు. పూలే ఆశయాలను, ఆదర్శాలను యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని వారి భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

# క్విస్ ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్‌కేసీ వికసిత్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

## పరీక్షలు నిర్వహించిన కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది

## యర్రజర్ల గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహణ









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 1, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ (ఎన్ ఎస్ కేసీ) ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా యర్రజర్ల గ్రామంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాంట్లో భాగంగా శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు దాదాపు 150 మంది గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్విస్ విద్యాసంస్థల అధినేత, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎంబీబీఎస్ డాక్టర్ల సదుపాయం తక్కువగా ఉన్నందున ఇలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరంగా ఇబ్బంది ఉన్నవారిని గుర్తించి వారిని తక్షణం హాస్పిటల్ కి వెళ్లేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం బ్రహ్మకుమారీస్ ట్రస్ట్, ఎన్ ఎస్ కేసీ ట్రస్ట్ సంయుక్తంగా పేదవారికి దుప్పట్లు అందించారు.

### స్కూల్ విద్యార్థులతో కలిసి.....

అనంతరం యర్రజర్ల గ్రామంలోని స్కూల్ విద్యార్థులతో కల్యాణ్ చక్రవర్తి మాట్లాడారు. స్కూల్ వెళ్లి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందించి వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, మేకిన్ ఇండియా, వికసిత భారత్ తదితర అంశాలపై మాట్లాడారు. అనంతరం గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామస్థులకు ఎన్ ఎస్ కేసీ ట్రస్ట్ తరఫున డెస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. అనంతరం ప్రధాని ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంటా స్వదేశి గురించి గ్రామస్థులకు వివరించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఫ్యాన్ సౌకర్యం లేదని తెలుసుకుని వారికి ఫ్యాన్ అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు, వారు చదువుకునేందుకు ఎలాంటి అవసరమైనా తీర్చేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. కిమ్స్ కి చెందిన డాక్టర్లు రామాజనేయులు, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కార్తికేయ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రకాశం జిల్లా సమన్వయకర్త డాక్టర్ వాసుబాబు, క్విస్ ఇంజీనరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణ, పీవోలు శిరీష, వేణుగోపాల్, ఎంపీడీవో శ్రీనివాసులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ పై ఆటోడ్రైవర్‌లకు అవగాహన

## ఎస్ఐ కె అంకమ్మ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 28)

మండల కేంద్రమైన ఉలవపాడులో ఆటో డ్రైవర్లతో, ఉలవపాడు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో శుక్రవారం ప్రమాదాలు నివారణ చర్యలలో భాగంగా మద్యం తాగి నడపడం, పరిమితికి మించి ఆటోలో ఎక్కువమందిని ఎక్కించుకోవడం, ముందు సీట్లో అటు ఇటు కూర్చోబెట్టుకోవటం, సౌండ్ బాక్స్ అమర్చటం హైవేపై అతివేగంగా నడపడం రైతు కూలీలను 15 నుంచి 20 మంది దాకా ఎక్కించుకొని కూలి పనులకు తీసుకెళ్లడం సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఆటో ఇచ్చి నడపటం, మైనర్ బాలులతో ఆటో నడిపించడంపై నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు ఉలవపాడు ఎస్సై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పై నిబంధనలను అతిక్రమించినచో వారిపై పోలీసు వారు కఠిన చర్యలు తీసుకుంటామని ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ తెలిపారు.

# ఘనంగా జ్యోతి రావు పూలే వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 28)

కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ఒక్కటే వ్యక్తిని, వ్యవస్థను మార్చగలదని చెప్పిన మహోన్నిని, సమానత్వం, విద్య, స్వాభిమానం కోసం అపార ధైర్యంతో పోరాడిన మహనీయ సంస్కర్త పూలే, మహిళల విద్యకు పునాది వేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్విరామంగా కృషి చేసిన ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయి. న్యాయం కోసం ఆయన చేసిన నిరసన, మార్పు కోసం చేసిన ప్రయత్నం ı ఇవి ప్రతి తరానికి స్ఫూర్తి. కొనియాడారు రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ గారికే ఆదర్శంగా నిలిచిన మహాత్ముల జ్యోతిభా పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు కోశాధికారి పట్నం నరసింహం, సీనియర్ నాయకులు శివకాశయ్య, బొప్పరాజు సుబ్బారావు, నాయి బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు చెరుకూరి చిన్న కాశయ్య, శాలివాహన సంఘ నాయకులు కొర్రపాటి ఓబులేసు, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు చింతలపూడి తిరుపాలు, చిన ఇర్లపాడు పంచాయితీ టిడిపి అధ్యక్షులు రాయుడు, వాల్మీకి సంఘ సీనియర్ నాయకులు కొబ్బరి బోండాలు సుబ్బారావు, రాచర్ల వెంకటనారాయణ, తొగట వీర క్షత్రియ రాష్ట్ర నాయకులు సిగ కృష్ణరావు, కల్లగుంట ప్రసాదు, మాధవ పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో మహిళలు, అణగారిన వర్గాల సమస్యల పై ఐక్య పోరాటాలు సాగిద్దాం!

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణపురంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ ముందుగా పూలే చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు వై.అంజనీదేవి పూలమాల వేశారుశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ మహిళలకు విద్యా హక్కు సాధనకు, బాల్య వివాహాల నిర్మూలనకు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు విశేషమైన కృషి చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో మహిళలు, అణగారిన వర్గాల సమస్యలపై పోరాటాలకు సిద్ధంకావాలని ఆమె పిలుపునిచ్చారు. 18వ శతాబ్దంలోనే భారతదేశంలో దళితులు, అనగారిన వర్గాల హక్కుల కోసం, మహిళల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే విశేషమైన కృషి చేశారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తితోనే భారతదేశంలో బ్రిటిష్ కాలం నుండి మహిళలకు విద్యా హక్కు, ఓటు హక్కు వంటివి సాధించబడ్డాయని, తరువాత కాలంలో కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు అనేక చట్టాలు రూపొందించ బడ్డాయని తెలిపారు. పూలే దంపతుల స్ఫూర్తి తో భవిష్యత్ ప్రజాఉద్యమాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు ప్రచార కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని పలు కాలనీలలో, విద్యాసంస్థల్లో చేపడుతున్నట్టు తెలియజేశారు. ఈ హింసకు వ్యతిరేకంగా మహిళల హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఈ ప్రచార ఉద్యమంలో ప్రజాస్వామ్యవాదులు, మహిళలపై హింసను వ్యతిరేకించేటువంటి వారందరూ కూడా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ఐద్వా నగర నాయకురాలు కె రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జి కళ్యాణి, ఎస్ జ్యోతి, జి నాగేశ్వరమ్మ, పి లక్ష్మి, కే కోటేశ్వరమ్మ, ఎ రమణమ్మ, యు ఉష, ఎన్ హరిణి, పి రమణమ్మ, అన్నపూర్ణమ్మ, కె ఈశ్వరమ్మ, కామేశ్వరి, జి అన్నపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కొణిజేడు ఎస్సీల భూముల్లో అక్రమ సర్వేను నిలుపుదల చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

## ప్రభుత్వ భూముల్ని అగ్రకుల భూస్వాములే సాగు చేసుకోవాలా ?
## భూమి లేని ఎస్సీలు ప్రభుత్వ భూముల సాగుకు "అంటరానివారా" ?
## డిఆర్ఓ ఓబులేసును ప్రశ్నించిన దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు



టంగుటూరు మండలం కొణిజేడు గ్రామంలో నల్లవాగు ఎస్సీ భూముల్లో చేపట్టిన సర్వే పనులు నిలుపుదల చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిఆర్ఓ ఓబులేసును డిమాండ్ చేశారు. శుక్రవారం నీలం నాగేంద్రరావు డీఆర్ఓ ఓబులేసును ఆయన చాంబర్లో కలిసి మాట్లాడారు. కొణిజేడు గ్రామంలోని సర్వే నెంబరు 141/1, 142 నల్లవాగుపై ఎస్సీ కాలనీకి చెందిన రైతులు భూములు ఉన్నాయన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన ఈ రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఆ భూముల్లో పంటలు సాగు చేసుకుంటున్నారని, ఈ భూమిపై సర్వే నిర్వహించాలని కొందరు అగ్రకుల భూస్వాములు కుట్రపూరితంగా సర్వే పేరుతో ఎస్సీ రైతులకు నోటీసులు ఇప్పించారన్నారు. ఈ సర్వే అక్రమమని, సర్వే ఉద్దేశ్యం కుట్రపూరితం అని నాగేంద్ర డీఆర్వో కు తెలిపారు. అదే నల్లవాగుపై గ్రామంలో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర అనేకమంది అగ్రవర్ణాల వారు, బీసీలు ఎస్సీలు భూములు సాగు చేసుకుంటున్నప్పటికీ, కక్షపూరితంగా కొందరు ఎస్సీల భూములపై సర్వే చేయాలని నోటీసులు జారీ చేయడం ఏమిటని డిఆర్ఓ ను నాగేంద్ర ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల్ని అగ్రకుల భూస్వాములే సాగు చేసుకోవాలా ?, భూమి లేని ఎస్సీలు ప్రభుత్వ భూముల సాగుకు "అంటరానివారా" ?అని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వేను వెంటనే నిలుపుదల చేసి నోటీసులు అందుకున్న ఎస్సీ రైతులకు న్యాయం చేయాలని నీలం నాగేంద్రం డిఆర్ఓను కోరారు. గతంలో ఎస్సీలు సాగు చేసుకుంటున్న భూముల్లో రాత్రికి రాత్రే స్మశాన స్థలం కోసం రాళ్ళు పాటించారని, తాను అడ్డుకోవడం వల్లే, దళితులకు భూమి దక్కిందన్నారు. స్పందించిన డిఆర్ఓ చిన ఓబులేసు తహసిల్దార్ ఆంజనేయులుతో మాట్లాడి న్యాయం చేస్తామని, సర్వే వల్ల అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. డిఆర్ఓ చిన ఓబులేసును కలిసిన వారిలో కొణిజేడు ఎస్సీ రైతులు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి ఉన్నారు.

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 28)

మండలంలోని అముదాలపల్లి గ్రామంలో వైభవపేంతంగా అయ్యప్ప స్వాముల పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, స్థానిక టీడీపీ నేతలు, అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# 29న కందుకూరులో జాబ్ మేళా 910 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

### 18-45 సంవత్సరాల మధ్య యువతకు అవకాశం
### సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 28)

వెనుకబడ్డ కందుకూరు ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మరొకసారి కందుకూరులో జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ఈనెల 29వ తేదీ శనివారం కందుకూరు పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ జాబ్ మేళా జరగనుంది. నిరుద్యోగ యువతీ యువకులు ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చు. జాబ్ మేళాలో పాల్గొనదలచినవారు. ఝుఅజాబఅఝుఎ.ఖజా.స్త్రశీజ.అఅ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకుని, అలాట్మెంట్ లెటర్ తో ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు 7286822789, 6301543185 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు వారు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. మొత్తం 15కు పైగా కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని, 910 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి కందుకూరు నియోజకవర్గం లో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు.

# ప్రజల ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 28)

ప్రజల ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట తెలిపారు. ఎస్టీలు, విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం నాల్గో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అన్ని మండల తహసిల్దారులతో వీక్షణ సమావేశం ద్వారా ఆమె మాట్లాడారు. జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, విచారించాలని ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. పీజీ ఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని తక్షణమే పరిష్కరించాలన్నారు. డిసెంబర్ ఒకటో తేదీన పింఛన్ నగదు పంపిణీకి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బ్యాంకుల నుంచి తక్షణమే నగదు డ్రా చేసుకుని పింఛన్ పంపిణీ సిబ్బందికి ఇవ్వాలన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో సిబ్బంది జాగ్రత్తలు వహించాలన్నారు. ఒకటో తేదీన నూరు శాతం పింఛన్ నగదు పంపిణీకి ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. గత నెలలో మిగిలిన నగదును వెంటనే చెల్లించాలన్నారు. ఇతర కారణాలతో లబ్ధిదారుడు అందుబాటులో లేకపోతే మిగిలిన నగదును సిబ్బంది తక్షణమే తిరిగి చెల్లించాలన్నారు. బాపట్ల జిల్లా నుంచి అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాలు విడిపోతున్నాయని డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రదర్శనకు ఉంచాలన్నారు. ప్రభుత్వ ప్రకటనలు ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## సచివాలయం సిబ్బంది లేక ప్రజల పడిగాపులు



(షణ్ముఖ వెలుగు, పోరుమామిళ్ల, నవంబర్ 28)

ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పోరుమామిళ్ల రంగసముద్రం సచివాలయం 1న శుక్రవారం ప్రజల ఫిర్యాదు మేరకు సందర్శించడం జరిగింది. ప్రభుత్వం శుక్రవారం చివరి రోజు అని చెప్పారు. ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు కానీ, సచివాలయం 1లో సరైన సమాధానం చెప్పే వాళ్ళు కూడా లేరు. ప్రజలు ఉదయం నుండి కూడా పడిగాపులు కాస్తున్నారు. సమయపాలన పాటించని ఈ సచివాలయం సిబ్బందిని ఆర్డీవో, కలెక్టర్ చొరవ తీసుకొని వాళ్లకు సరైన ట్రీట్మెంట్ ఇవ్వగలరు. ప్రజలకు అందుబాటులో ఉండి సరైన పద్ధతిలో జవాబు చెప్పవలసి ఉన్నా, నిర్లక్ష్య వైఖరిగా ఆఫీసు రాకుండా జీతాలు తీసుకుంటున్న ఇలాంటి అధికారులను మరి కలెక్టర్ ఏ విధంగా చర్యలు తీసుకుంటారో ప్రజలు ఎదురుచూస్తున్నారు. చాలాసార్లు ప్రజలను నిర్లక్ష్యంగా మాట్లాడడం, ఏదో ఒకటి నేపంతో వాళ్లను రేపు, ఎల్లుండి రమ్మనడం, వాళ్ళ సొంత పనుల గురించి ప్రజలను ఇబ్బంది గురి చేస్తూ మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనే విధంగా అధికారులు మాట్లాడుతున్నారు. తక్షణమే సదరు అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు కోరుతున్నారు. సచివాలయం వ్యవస్థలో ఉన్న అధికారులు సరైన పద్ధతిలో ఉండాలి అంటే సంబంధిత అధికారులు వాళ్లపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు కోరుతున్నారు.

## రైతుల పండించిన ప్రతి వరి గింజనను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### రైతులకు అవసరమైన గోని సంచులను అధికారులు అందజేస్తారు
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 28)

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో ని రైతు సేవ కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఇబ్బందులు పడవలసి అవసరం లేదని తెలిపారు. రైతులకు అవసరమైన 2 వేలు గోని సంచులు టార్పాల్సిన వెంటనే అధికారులు అందజేస్తారని, రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కలెక్టర్ రైతులకు సూచించారు.వరి ధాన్యం తీసుకెళ్లడానికి 4 వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రానికి శనివారం 20 వేలు బస్తాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ సంస్థ పిడి వెంకటేశ్వరరావు, తహశీల్దార్, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరేపల్లి మోడల్ హైస్కూల్లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 28)

మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వీరేపల్లి సెక్టార్ పరిధిలోని మోడల్ హైస్కూల్ నందు శుక్రవారం సిడిపిఓ మాధవి లత ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు బాల్యవివాహాలపై అవగాహన, పోషక విలువలు, ఒబిసిటీ, పర్సనల్ హై జింక్ వి స్కూల్ డ్రాప్ ఔట్ గురించి ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదివిద్దాం మంచి స్పర్శ ,చెడు స్పర్శ గురించి సిడిపిఓ వివరించారు. సూపర్వైజర్ కె రమాదేవి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కె రమాదేవి, హెచ్ఎం, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిశంబర్ 5న మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్

### విజయవంతం చేసేందుకు దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

డిశంబర్ 5వ తేదీన జరిగే మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం పై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. ఈ విషయం పై శుక్రవారం ప్రకాశం భవనము నుంచి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలు, క్లస్టర్ హెచ్ఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను, దాతలను, ప్రోటోకాల్ ప్రకారం అతిధులను ఆహ్వానించడంలో ఎలాంటి లోపం ఉండకూడదన్నారు. పాఠశాల ప్రాంగణం, పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించటంతో పాటు వారి సూచనలు, సలహాలను కూడా తీసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వంద రోజులలో అమలు చేయనున్న విద్యా ప్రణాళికను కూడా తల్లిదండ్రులకు వివరించి, ఉత్తమ ఫలితాలు రాబట్టడంలో వారు కూడా సహకరించేలా కోరాలని విద్యాధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కేవలం చదువుపైనే కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలలో మౌలిక సదుపాయాల నిర్వహణపైనా ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని ఆయన చెప్పారు. సురక్షిత తాగునీరు విద్యార్థులకు అందించాలని పునరుద్ఘాటించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి పత్రాల కోసం వాట్సప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సేవలపైనా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ నిర్దేశించారు. ఈ సమావేశంలో డిఇఓ కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు రూ.700 కోట్లు అందజేత

### అర్హులైన ప్రతి ఒక్కరికీ అన్నదాత సుఖీభవ నిధులు

### రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి అడుగులు

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 28)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు సుమారు రూ.700 కోట్లకు పైగా ఆర్థిక సాయం చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం, పీ.గుడిపాడు గ్రామంలో నిర్వహించిన రైతు సేవలో మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్.. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. నేటికి అద్దంకి నియోజకవర్గంలోని 1,897 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.17.69 కోట్ల విలువైన చెక్కులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం మాట్లాడిన మంత్రి గొట్టిపాటి... ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా రూ. 20 వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో ఈ మొత్తాన్ని విడతల వారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను ఎత్తి చూపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇనాం భూములకు పెట్టబడి సాయాన్ని అమలు చేయలేదని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇనాం భూములకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. రైతన్నలకు వ్యవసాయ పనిముట్లను 90 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు.

**బీటీ రోడ్డు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**

రైతుల సేవలో మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం పి.గుడిపాడు గ్రామంలో కొత్తగా రూ.1.77 కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఎన్‌హెచ్-5 నుంచి పి.గుడిపాడు వరకు రూ. 80 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును, ఎన్‌హెచ్-5 నుంచి అలవలపాడు వరకు రూ. 60 లక్షలతో తారు రోడ్డును, ఎన్‌హెచ్-5 నుంచి కుర్రవానిపాలెం వరకు రూ. 17 లక్షలతో నిర్మించిన మరో తారురోడ్డుతో పాటు రూ. 20 లక్షలతో నిర్మించిన పి.గుడిపాడు గ్రామంలో సిమెంట్ రోడ్లు, సైడు డ్రైన్లను ప్రారంభించారు.







# త్వరలోనే చంద్రన్న మార్కాపురం జిల్లాను అభివృద్ధి పదంలో నడుపుతాం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 28)

అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే సస్యశ్యామలం కానుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం జిల్లాను ప్రకటించడం పట్ల మార్కాపురం పట్టణంలో లోని 32 వార్డులో శుక్రవారం సాయంత్రం కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభ, చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైకాపా హయాంలో రాష్ట్రం దివాలా తీసింది అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఓట్లు దండుకొని వైకాపా ప్రభుత్వం మార్కాపురం జిల్లా ఇవ్వకుండా వివక్షత చూపిందని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి కోసం వైకాపా చేసింది శూన్యమన్నారు. మార్కాపురం జిల్లాగా ప్రకటించడం వల్ల ఎంతో అభివృద్ధి సాధిస్తుంద న్నారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరలో పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. చెప్పిన మాటకు కట్టుబడి నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. తన హయాంలో జిల్లా రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జిల్లా సాధన కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని, ప్రజా మద్దతుతో పశ్చిమ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుకుంటానన్నారు. అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తానని, పేద ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ప్రజలు పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం మహిళలు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కందుల రామిరెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 28)

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపాలెం గ్రామంలో ఎస్బీవీఆర్ వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి, దంత ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఉచిత వైద్య తనిఖీ శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం గ్రామస్థులకు కంటి దృష్టి పరీక్షలు, దంత సమస్యలపై తనిఖీలు చేసి అవసరమైన సూచనలు ఇచ్చింది. కళ్లలో ఇన్ఫెక్షన్లు, దృష్టి తగ్గడం, దంత క్షయం, దంత నొప్పి, మౌత్ హైజీన్ వంటి అంశాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రోగ్రాం ఆఫీసర్ ఎ రమ్య మాట్లాడుతూ శరీరంలో కళ్లూ, దంతాలూ చాలా ముఖ్యమైనవి. సమయానికి పరీక్షలు చేయించుకుంటే తీవ్రమయ్యే సమస్యలను ముందుగానే నివారించుకోవచ్చుఅని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ ఆరోగ్య శిబిరాన్ని ప్రశంసిస్తూ, గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని అభిప్రాయపడ్డారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కాలేజీ, స్కూల్ బస్సుల ఆకస్మిక తనిఖీలు








(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 28)

ప్రభుత్వం వారు ఆదేశాల మేరకు కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు నియోజకవర్గ పరిధిలోని స్కూల్, కాలేజి బస్సుల తనిఖీలు నిర్వహించుట జరిగింది. ఇందులో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ , కాలేజీ యాజమాన్యం వారు తమ యొక్క బస్సులకు సంబంధించి ఫిట్నెస్, పర్మిట్, టాక్స్‌లు చెల్లుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల భద్రతే ముఖ్య లక్ష్యం దీనికోసం బస్సులలో భద్రత ప్రమాణాలు పాటించాలని అందులో భాగంగా బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్ , అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా ఉండాలని, ఏదేని సమయంలో ప్రమాదం సంభవించినప్పుడు ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారా బయటికి వెళ్ళడానికి వీలుగా ఉండేలా చూసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎంవిఐ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ ,కాలేజి యాజమాన్యం వారు బస్సుల యొక్క భద్రతా ప్రమాణాలు తప్పకుండా పాటించాలని, విద్యార్థిని ,విద్యార్థులను బస్సు పూర్తిగా ఆగేవరకు ఎక్కడం లేదు దిగడం చేయవద్దన్నారు. ప్రతి బస్సుకి వేగ నియంత్రణ పరికరం అమర్చాలని, 2023 అక్టోబర్ తరువాత రిజిస్ట్రేషన్ అయిన బస్సులకు తప్పని సరిగా ఎఫ్‌డీఎస్ఎస్ సిస్టమ్ ఉండాలని తెలియచేశారు. అదేవిధంగా కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థిని, విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్టీవో టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ వినూత్న రీతిలో రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. అదేవిధంగా రహదారి పై ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి వెంటనే స్పందించి హాస్పిటల్ నందు చేర్చి చికిత్స జరిపించే విధానాన్ని గోల్డెన్ అవర్ అని, మంచి ప్రదాత చట్టం గురించి విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవిఐ జె అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ గడిచిన ఈ నాలుగు నెలల కాలంలోనే మన కందుకూరు నియోజకవర్గ పరిధిలో మితిమీరిన వేగంతో వాహనం నడుపుట వలన దాదాపు 15 నుండి 20 వరకు యాక్సిడెంట్లు జరిగాయని వీటిలో కేవలం హెల్మెట్ లేకుండా కింద పడి చనిపోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని, మన శరీరంలో ముఖ్యమైనది తలభాగం కావున ప్రతి ఒక్కరూ డ్రైవ్ చేస్తున్నప్పుడు హెల్మెట్ ను తప్పకుండా ధరించి ప్రాణ రక్షణ పొందగలరని, రాత్రి సమయంలో వాహనం నడుపువారు ఇటీవల ఎక్కువ భాగం వేకువ జామున 3 నుండి 6 గంటల సమయం నందు ఎక్కువగా ప్రమాదాలు జరుగుచున్నవి కాబట్టి ప్రతి ఒక్క డ్రైవర్ సోదరులు వాహనము కొంచం సేపు ఆపటం లేదా ముఖము కడుక్కుని జాగ్రత్తగా వెళ్ళడం శ్రేయస్కరమని తెలియజేశారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనమును నడపవలెనని తెలిపారు.

# డిశంబర్ 5న మెగా పేరెంట్స్ మీటింగ్



జిల్లాలో 10వ తరగతిలో వంద శాతం పాస్ అవ్వాలి

ప్రతి ప్రభుత్వ పాఠశాల లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలి

రైతుల పండించిన ప్రతి వరి గింజనను ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది

ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో 2 వేలు గోని సంచులు, టార్పాల్ ఉండాలి

1000 టార్పాల్స్ కొనుగోలు చేయడం జరిగింది

ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో కంట్రోల్ రూమ్ నెంబర్ ఉండాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 28)

జిల్లాలో డిసెంబర్ 5 న నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగా పండుగ వాతావరణం లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి చెరుకుపల్లె యంపిడిఓ కార్యాలయం నుండి మెగా పేరెంట్స్ మీటింగ్, వరి కొనుగోలు, రైతన్న మీ కోసం వంటి అంశాల పై జెసి ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విఆర్ఓలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో డిసెంబర్ 5న నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగా పండుగ వాతావరణం లో నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ మరియు గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించాలన్నారు. డిప్యూటీ ఎంఈఓలు, తాసిల్దారులు, ఎంపీడీఓలు, సబ్ ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు జిల్లా అధికారులు అందరూ సమన్వయం చేసుకొని ఘనంగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఏదైనా ఒక పాఠశాలలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు కూడా మెగా పేరెంట్స్ మీటింగ్ ఓయూ హాజరవుతారని తెలిపారు. ప్రతి పిల్లవాని తల్లిదండ్రులు తప్పనిసరిగా పేరెంట్స్ మీటింగ్ పాల్గొనేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమాచారాన్ని అందజేయాలన్నారు. ఆరోజు మధ్యాహ్నం పిల్లలతో పాటుగా తల్లిదండ్రులు కూడా భోజనం పాఠశాలలోనే భోజనం చేయడం జరుగుతుందన్నారు. దిశంబర్ 5 కల్లా 10 వ తరగతి సిలబస్ పూర్తి చేయాలని, 10వ తరగతిలో జిల్లాలో వంద శాతం పాస్ అవ్వడానికి టీచర్లు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని అన్నారు.

మెగా మెగా పేరెంట్స్ కమిటీ మీటింగ్ సంబంధించి మండల ప్రత్యేక అధికారులు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సమాచారాన్ని చిట్టా చివరి రైతుకు చేరాల అధికారులు రైతులకు అవగాహన కలిగించాలన్నారు. రైతులకు అవసరమైన గోని సంచులు, జిల్లాలో 2 వేలు టార్పాల్స్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయం ద్వారా కొనుగోలు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో 2వేలు టార్పాల్స్ కొనుగోలు చేయడం జరిగిందని,ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాల్స్ ను అందజేయడం జరిగిందని తెలిపారు. వరి ధాన్యం తీసుకెళ్లడానికి వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతున్న మీ కోసం జిల్లా లో వంద శాతం పూర్తి చేయాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, ఎంపీడీఓ, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు బుర్రా నాయకత్వంలో ఐక్యంగా పనిచేస్తాం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ముక్తకంఠ ప్రకటన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 28)

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా ఆ స్ఫూర్తి ప్రదాతను స్మరించుకుంటూ స్థానిక పామూరు రోడ్ లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు వర్ధంతి కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ సాంఘిక సంస్కర్త సామాజిక న్యాయ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రములో అమలు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలను సాధికారత, రాజ్యాధికారం వైపు నడిపించారని కొనియాడారు.పూలే చూపించిన మార్గంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలు, మహిళలు అందరూ ఐక్యంగా నడవాల్సిన అవసరం ఉందని వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో సామాజిక న్యాయ సాధన కోసం బీసీ సామాజిక న్యాయ నాయకులు బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కలసి ఐక్యంగా పనిచేస్తుందని తెలిపారు. ముందుగా మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.




ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ద్రోణాదుల చైతన్య, జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గేరా మనోహర్, రాష్ట్ర ప్రచార కమిటీ నాయకులు వల్లూరి కోటేశ్వరరావు,పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, పట్టణ ప్రచార అధ్యక్షులు కొల్లిపర శ్రీనివాసులు, పట్టణ రైతు అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు.పార్టీ బీసీ నాయకులు కొచర్ల కొండయ్య, ద్రోణాదుల మణిబాబు, పేయ్యల రమణయ్య, కొంచర్ల మాల్యాద్రి, యల్లావుల మురళి కృష్ణ, ఉప్పుటూరి నాగేశ్వరరావు, ఉండేల కొండారెడ్డి, మహమ్మద్ ఫైరోజ్, దాసరి మహేష్, కూరపాటి వెంకట్రామిరెడ్డి,జిల్లెలముడి కోటేశ్వరరావు, షేక్ సుల్తాన్, చల్లా శ్రీనివాసులు, గంగాడి వెంకట్రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొత్తగొర్ల వసంత లక్ష్మి, అంగనవాడి అధ్యక్షురాలు దేవరకొండ ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లికార్జునస్వామి సేవలో శిద్ధా







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 28)

ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని శుక్రవారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారి కుంకుమ పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు, వేద పండితులతో కలసి శిద్దా రాఘవరావు దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు, అర్చకులతో కలసి మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు, లక్ష్మీ పద్మావతి దంపతులకు వేద ఆశీర్వచనంతో స్వామి వారి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి అమ్మవారి చిత్ర పటం, శేష వస్త్రాలు అందచేశారు.

# చంద్రబాబు, లోకేష్‌ను కలిసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 28)

కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే ఇంటూరి. అందరి ఆకాంక్షను నెరవేర్చినందుకు నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. వైసీపీ తప్పును సరిదిద్దినందుకు రుణపడి ఉంటామన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాల పునర్విభజన కోసం ఏర్పాటుచేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులను కూడా కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం కందుకూరు ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా, కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపడాన్ని జీర్ణించుకోలేకపోయామని నాగేశ్వరరావు అన్నారు. పలు రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు కలిసి 55 రోజులపాటు దీక్షలు, వివిధ రూపాల్లో పోరాటాలు చేసినప్పటికీ జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. గత ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలంతా ఇదే అంశాన్ని ప్రస్తావించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కందుకూరును ఎప్పటిలాగే ప్రకాశంలోకి చేరుస్తామని ఇచ్చిన హామీని ప్రజలంతా నమ్మి మద్దతుగా నిలిచారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చినట్టుగానే, ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ, కందుకూరు విషయంలో సముచిత నిర్ణయం తీసుకున్నందుకు నియోజకవర్గ ప్రజలందరి తరపున ఎమ్మెల్యే గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కందుకూరు నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను సమీకరించి, వారి మనోభావాలకు తగ్గట్టుగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులకు కూడా ఎమ్మెల్యే నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని కందుకూరు నియోజకవర్గ జనం ఎప్పటికీ మరిచిపోరని, తగిన సమయం వచ్చినప్పుడు కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచి తమ సంపూర్ణ మద్దతును తెలియజేయటానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.

## మార్కాపురం జిల్లాగా ప్రకటించడంతో

# మీర్జాపేట గ్రామస్తుల్లో ఆనందోత్సవాలు





**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 28)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం నియోజకవర్గంలో ఆయన పుట్టినరోజు వేడుకలు ఎన్నికల ముందు మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన ప్రసంగంలో మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటిస్తానని వాగ్దానం చేయడం జరిగింది. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్ కమిటీ సమావేశంలో అధికారికంగా మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడంతో తర్లుపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు, చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అనుమతితో మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఆనందోత్సవాల మధ్య జిల్లా వేడుకలను ఘనంగా జరుపుతున్నారు. అందులో భాగంగా మొదటగా 27వ తేదీ గురువారం నుంచి మండల కేంద్రమైన తర్లుపాడు నుండి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా 28వ తేదీన శుక్రవారం మీర్జాపేట గ్రామపంచాయతీలో టిడిపి నాయకులైన కూచిపూడి రోశప్ప నాయుడు, గుర్రపుశాల నరసింహారావుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పాలాభిషేక కార్యక్రమం జరిగింది. ఈ పంచాయతీలోని కారుమానుపల్లె గ్రామంలో కూడా టిడిపి నాయకులైన దొండపాటి వెంగల్‌రెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు కూడా మండల టిడిపి అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి హాజరయ్యారు. ఈయనతో పాటు మండల నాయకులు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు చిన్నపురెడ్డి మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగింది. మార్కాపురం కేంద్రంలోని ఐదు మంది ఎమ్మెల్యేలు స్థిర స్థావరం ఏర్పాటు చేసుకుని ఉన్నారన్నారు. అయినప్పటికీ మార్కాపురం జిల్లాగా చేయకపోవడం మన దురదృష్టం అన్నారు. ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేశారన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఓట్లన్నీ వైఎస్ఆర్ ప్రభుత్వం దండుకున్నప్పటికీ ఈ పశ్చిమ ప్రాంత ప్రజల పై ఏ మాత్రం కనికరం లేకుండా జిల్లాల కేటాయింపులో మార్కాపురం ప్రజలకు మొండి చేయి చూపించడం జరిగింది. దీంతో టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పశ్చిమ ప్రాంత ప్రజలకు అభివృద్ధి కోసం నిత్యం పోరాడిన ఏకైక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిఅన్నారు. ఈ ప్రాంత పేద, బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలుగా వెళ్లి జీవనం గడుపుతున్నారన్నారు. ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం, విద్య, వైద్యానికి దూరం కావడం లాంటి సమస్యలను గమనించిన ఆయన కలత చెందడం జరిగింది. నారాయణరెడ్డి జిల్లా కోసం పోరాడుతున్న విధానాన్ని ఆయన మనోవేదనను గమనించిన ఆ నాటి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు మార్కాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురానికి జిల్లా హోదాను కల్పిస్తానని చెప్పడం జరిగింది. 2024లో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబునాయుడు అఖండ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఆయన నారాయణరెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురానికి జిల్లాగా క్యాబినెట్లో ఆమోదించడం జరిగిందన్నారు. మార్కాపురం జిల్లాగా ప్రకటించడంతో ఈ ప్రాంత ప్రజలకు విద్య, ఉపాధి, వైద్యం, మౌలిక సదుపాయాలు లాంటి సౌకర్యయాలు గణనీయంగా జరుగుతాయన్నారు. అన్ని విధాల ఈ ప్రాంత ప్రజలు సుఖ శాంతులతో ఉంటారన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి లాంటి ప్రభుత్వాలు సుదీర్ఘంగా కలిసి మెలిసి పనిచేసేందుకు మనందరి ఆశీర్వాదాలు వారి పై ఉండాలని ఉడుముల కోరారు. జిల్లా పోరాటానికి అన్ని పార్టీల వారితో, అన్ని ప్రజాసంఘాల వారితో కూడగట్టుకుని జిల్లా కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి లాంటి నాయకుడు మనకు దొరకడం ఈ ప్రాంత వాసుల అదృష్టం అన్నారు. తొలుత నాయకులు కేక్ కటింగ్ నిర్వహించి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, మండల సొసైటీ మాజీ అధ్యక్షుడు టి వెలుగొండారెడ్డి, మండల టిడిపి మాజీ ఎంపీపీ ఏసుదాసు, నంబుల లక్ష్మయ్య, కందుల చిట్టిబాబు, ఈర్ల వెంకటయ్య, గోసు వెంకటేశ్వర్లు, కూచిపూడి రోశప్ప నాయుడు, గుర్రపు సాల నరసింహారావు, మీర్జా పేట గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజారపు నాగ తిరుపతయ్య, బూత్ కన్వీనర్ రాజారపు గురవయ్య, గొలమారి కృష్ణారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, పసల వెంకటేశ్వర్లు, ఎరగొర్ల పెద్ద గురవయ్య, కోనంకి నరసయ్య, ఎన్ పెద్ద కాశయ్య, బొప్పరాజు వెంకటేశ్వర్లు, కారుమానుపల్లి గ్రామ టిడిపి నాయకులు దొండపాటి వెంగళరెడ్డి, దొండపాటి పార్వతమ్మ, గొలమారి శ్రీనివాసరెడ్డి, దొండపాటి వీరాంజనేయులు, బత్తుల పెద్ద నాగిరెడ్డి, కొండ వెంకటరెడ్డి, గాయం వెంకటేశ్వరరెడ్డి, ఏరు వచ్చులమ్మ రెడ్డి, సలిమడుగు కొండారెడ్డి, కొండ వెంకటేశ్వరరెడ్డి, కొండ శివారెడ్డి, గ్రామాలలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజల కోసం...

## ప్రజలతోనే ప్రజాదర్బార్

## వైపాలెం ఇంఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 28)**

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుంచి తీసుకున్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, పోట్ల గోవిందు, వలవరాజు శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగినాటి శీను, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మంత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవోద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 28)**

వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ మన దేశంలో బడుగు బలహీన వర్గాలు కుల వ్యవస్థలో బానిసలుగా ఉన్నారనీ, వీరు అమెరికాలోని నల్లజాతి బానిసల్లాగా ఉన్నారని చెప్పిన మొట్టమొదటి వ్యక్తి పూలే అన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బిసి భవన్‌లో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ కుల వ్యవస్థలోని బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమొక్కటే మన ముందున్న ప్రథమ కర్తవ్యంగా పూలే ప్రకటించారని అన్నారు. బడుగులు బానిసలుగా ఉండడానికి దోపిడీ, అణచివేత, వివక్షలను అర్థం చేసుకోకపోవడనికి, చదువు లేకపోవడమే మూలమని పూలే గ్రహించాడు. 1834-38 కాలంలో పూలే మరాఠీ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం ప్రారంభించారు. శూద్రులు, సేవలు చేయాలేగానీ విద్య నేర్చుకోకూడదని నాటి చాందసవాదులు ఆయన తండ్రి గోవిందరావును బెదిరించి పూలే చదువు (బడి) మానిపించారు. వారి కుటిలోపాయాల్ని గ్రహించిన పూలే తన తండ్రి స్నేహితులైన ముస్లిం, క్రిస్టియన్ మతస్థులైన వారి ద్వారా లహుజీబువామాంగ్ వద్ద క్రిస్టియన్ మిషనరీ (ఇంగ్లీష్) పాఠశాలలో మళ్లీ విద్యాభ్యాసం ప్రారంభించి చాందసవాద పెత్తందారీ వర్గాల విద్యార్థుల కన్నా ప్రతిభావంతుడయ్యాడు. తరగతి గదిలో స్నేహం ఏర్పడ్డ ఓ ఆధిపత్య వర్గ విద్యార్థి పూలేను తన వివాహానికి ఆహ్వానిస్తాడు. ఆ వివాహానికి హాజరైన పూలేను నాటి పెత్తందారీ వర్గాల వారు, మాలి కులస్తుడని తెలుసుకొని పెళ్ళిలో మాతో సమానంగా నడవడమా? అంటూ, శూద్రుడంటూ పూలే ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తారు. అలా అవమానించిన పెత్తందారుల దోపిడీ, అణిచివేతల్ని బహిర్గతపర్చాలని కంకణం కట్టుకొని 1848లో పుణేలో మొట్టమొదటగా నాడు అస్పృశ్యులు గా చూపబడిన వర్గాల బాలికలకు పాఠశాల నెలకొల్పారు. ఆ తదనంతరం 1851లో మరో రెండు పాఠశాలల్ని నెలకొల్పారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. ఇలా చాందసవాద వ్యతిరేకతతో శూద్ర వర్గంలోని అతిశూద్రులకు విద్యావ్యాప్తి చేయడంతో బెంబేలెత్తిన నాటి పెత్తందార్లు 1849లో పూలేను ఆయన తండ్రి చేత కుటుంబం నుంచి బహిష్కరింపజేశారు. అయినా పూలే కలత చెందక మొక్కవోని ధైర్యంతో, పట్టుదలతో మరింత ముందుకు పోయాడు. జీవిత భాగస్వామి సావిత్రీభాయి సహకారంతో చాందస వాద వ్యతిరేక సాంస్కృతిక పోరాటాల్ని నిర్మించారు పూలే అని తెలియజేశారు యాదవ్. పూలే కేవలం శూద్ర వర్ణాల్లో అణిచివేతకు గురౌతున్న కులాల ప్రజల పక్షాన పోరాడటమే కాకుండా, ఆధిపత్య వర్గాల వితంతువుల పునర్వివాహానికి గొప్ప కృషి చేశారు. 1873లో 'గులాంగిరి', 'సేద్యగాని చర్మకోల' అనే గ్రంథాల్ని రచించారు. 'దీనబంధు' అనే పత్రికను స్థాపించి నాటి సామాజిక దోపిడీలపై ప్రచారం చేశారు. భావజాల ప్రచారాన్ని కార్యాచరణగా మార్చడానికి 1870లో 'సార్వజనిక్ సభ', 1873 సెప్టెంబరు 24న 'సత్యశోధక సమాజం సంస్థ'ను స్థాపించారు. దీనికన్నా ముందు బ్రిటిష్ వలస వాదులకు '1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. సామ్రాజ్యవాద కోణంలోనైతే ఇది మనకు వ్యతిరేకమైనది. భారతదేశంలో కులం కోణంలో చూస్తే అస్పృశ్యులు వేల సంవత్సరాలుగా విద్యకు, విజ్ఞానానికి దూరం చేయబడుతున్నారు కనుక అనుకూలమైనది. 1873-75 సంవత్సరాలలో పురోహితులు లేకుండా జూన్నార్ పరిసర ప్రాంతాల్లో సుమారు 40 గ్రామాల్లో పెళ్ళిళ్లు నిర్వహించి, ప్రత్యామ్నాయ వివాహ సంస్కృతికి బీజం వేసారు. కుల వ్యవస్థ వ్యతిరేక కార్యక్రమాలే కాకుండా బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగానూ, శూద్ర వర్గంలోని రైతాంగంపై వడ్డీ దోపిడీ, శ్రమ దోపిడీల ను ఎదిరించాడు, అంతేకాదు, తను ఏర్పాటు చేసిన సత్యశోధక సమాజ్ సంస్థ సారథ్యంలో తన సహచరుడు ఎన్.ఎమ్.లోఖండేతో బొంబాయి నూలు మిల్లులలోని శూద్రాతిశూద్ర కార్మికుల హక్కుల కోసం, 12 గంటల పనిదినం, ఆదివారం సెలవుకై ట్రేడ్ యూనియన్‌ను నెలకొల్పి పోరాటాలు చేశారు. పూలేకి లికేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి అని బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్,ఆర్.పురుషోత్తం అన్నారు. ఈ కార్యక్రమానికి హిందూ ఆధ్యాత్మిక వేత్త గోపాలుని హరిహరరావు, దంత వైద్యులు నాగిశెట్టి కిరణ్, అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, తాళ్ళ అల్లూరి కుమార్ యాదవ్, త్రిపురాంతకం నాసరయ్య, జానపాటి రాజయ్య యాదవ్, నాగం రామకృష్ణ, వెంకటేష్ యాదవులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 28)**

భారతదేశంలో మొట్టమొదటి నిజమైన మహాత్మా జ్యోతిరావు పూలే అని బిసి సంక్షేమ సంఘం నేతలు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 135వ వర్ధంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలువేసి బహుజనులు ఘణంగా నివాళులు అర్పించారు. అనంతరం సొసైటీ చైర్మన్ నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం జనరల్ సెక్రటరీ డాక్టర్ బట్టబోతుల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మార్కాపురం జిల్లా సాధన కమిటీ కన్వీనర్ మెడబలిమి వెంకటేశ్వరరావు,సిపిఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు కోటా డేవిడ్ వైసీపీ పార్టీ నాయకులు సింగ ప్రసాద్, తదితరులు మాట్లాడుతూ నిచ్చెనమెట్లవర్ణ,కుల,వ్యవస్థకు ప్రాణం పోసిన "మనుస్మృతి"కి, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే అవిశ్రాంతంగా పోరాటం చేసాడని మమతానురాగాల మానవీయ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసాడని సైద్ధాంతిక, విద్యా రంగాల్లో ఉద్యమాలను నిర్మించడం,వాటికోసం సంస్థలను నెలకొల్పడం వంటివి చేశాడని కొనయాడారు.జోతిరావు పూలే చేసిన కృషిని ప్రభావాన్ని చాటిచెప్పేందుకు 1888 మే 11న పూణేలో పెద్ద బహిరంగసభ జరిగిందని.వేలాది మంది ప్రజల సమక్షంలో జోతిరావు పూలే "మహాత్మ" అనే బిరుదుతో సత్కారం పొందాడని అన్నారు. పొడుస్తున్న పొద్దుకు పరిచయం అవసరం లేదు.నడుస్తున్న కాలానికి వ్యాఖ్యానం అక్కర లేదని అభివర్ణించారు. కానీ వక్రీకరించబడ్డ చరిత్రకు పునర్ నిర్వచనం అవసరం. భారతదేశంలో ఆధిపత్య బ్రాహ్మణీయ విషసంస్కతి వాస్తవాలను సమాధి చేసిందని,అందుకే ఇతిహాసపు చీకటి కోణం అట్టడుగున పడి కన్పించని కథలన్నీ కావాలి మనకిప్పుడు మహాత్మ జ్యోతిరావు పూలే'ను తన గురువు అని బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రకటించిన విషయాన్నీ వెలుగులోకి రానీయలేదని,ఉద్దేశపూర్వకంగానే బడుగు జన మేధావుల గొప్పతనాన్నీ నాయకుల విశిష్టతనూ పోరాటయోధుల చరిత్రనూ కనుమరుగు చేసారని కట్టుకథలు చెప్పారని మండిపడ్డారు.జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించాడని,తల్లి చిమ్నాబాయి,తండ్రి గోవిందరావు.సమాజంలో సగభాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం పురోగతి చెందదని పూలే నమ్మాడు. అందుకే స్త్రీలు విద్యావంతులు కావాలని భావించాడు. ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడు. చదువుకునే హక్కులో అందరికీ సమానత్వం కల్పించాలని నాటి హంటర్ కమీషన్ కు వినతిపత్రం సమర్పించిన మహాత్మా పూలే.తన భార్య సావిత్రిబాయితో కలిసి 1848లో తొమ్మిది మందితో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని పూలే దంపతులు అనేక సంస్కరణలు చేపట్టి సామాజిక విప్లవానికి బాటలు వేసారని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యమత్యం, మానవత్వంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు పూలే శూద్రులను, అతిశూద్రులను భావదాస్యం నుంచి విముక్తుల్ని చేయాలని భావించాడు. ప్రగతిశీల భావజాల వ్యాప్తికోసం పూలే సాహిత్యాన్ని,పత్రికారంగాన్ని ఎంచుకున్నాడు. "గులాంగిరి", తృతీయరత్న,పౌరోహిత్యం బండారం, సార్వజనిక సత్యధర్మ ,సేద్యగాడి చెర్నకోల, హెచ్చరిక,తదితర ఎన్నో గ్రంథాలు రాసి,ప్రచురించాడు.అంతేకాదు "దీనబంధు" అనే వారపత్రికను ప్రారంభించాడని కార్మికుల కర్షకుల సమస్యలు,బీదల బాధలు,ఇతర సామాజిక సమస్యలెన్నో ఈ పత్రికలో అచ్చయ్యేవని సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువు అని భారత రాజ్యంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ ప్రకటించాడు.సమసమాజ స్థాపన కోసం నిరంతరం తపిస్తూ అనారోగ్యంతో పూలే 1890 నవంబర్ 28న మరణించాడని.కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన క్రాంతిజ్యోతి వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మ "జ్యోతిరావు పూలే"కు జోహార్లు భారతదేశ సామాజిక విప్లవోద్య మంలో,సంఘ సంస్కరణోద్యమంలో తన భర్తతో సమానంగా పోరాడిన సాహస వనిత "సావిత్రిబాయి"కి జోహార్లు.పూలే దంపతులకు ఘనంగా నివాళులు అర్పిద్దాం వారి ఆశయాలు సాధించేందుకు కృషి చేద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండ్ల బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు మూఢమంచు బాలయ్య, వెంకటయ్య గౌడ్, బాణాల రామయ్య, తిరుమలయ్య, బీసీ నాయకులు గోపాలకృష్ణ, బలిజపల్లి వెంకటేశ్వర్లు, గోవిందు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం, బీసీ, ఎస్సీ, ఎస్టి, ముస్లిం మైనారిటీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.